# పదహారణాల NRI అమ్మమ్మ –
# పంచెకట్టు NRI తాతయ్య!

**Characters (All kids):**

A few Grand Fathers (with Panche)
A few Grand Mothers (in Saree)
A few Grand Children

DTC Telugu Patrika News Paper

## BRIEF OUTLINE:

## Year: 2080

Scene-1 ( 7 Mins)
Grand Fathers/mothers read News paper about Bathukamma celebrations and tell grandchildren. (Any children who can read Telugu well, would be fine for this. No need to remember script except for little practice of reading)

Scene-2: (3 Mins)
Grand children ask: "Tata/Ammamma, Being born in USA, how can you read so good Telugu?"
Grand Fathers/Mothers say: We were part of 280 kids who attended ManaBadi in 2014.

## COMPLETE SCRIPT:

### SCENE Preparation:

All children and Grand Parents gather in a clubhouse in a NRI Community in USA. One one table, Children will be sitting. GrandParents, will hold "DTC

Telugu Patrika” News Paper in their hands and will be standing facing audience.

**SCENE execution:**

**Grand Children: అమ్మమ్మ లు, తాతయ్యలు: బతుకమ్మ మీద మా స్కూల్ లో ఈ వారం Culture project submit చేయాలి. మాకు దాని గురించి చెప్పరా!**

**Grand Parents: భలే మంచి సమయం లో అడిగారు. Detroit Telangana Community organization బతుకమ్మ, ప్రతి సంవత్సరం అద్భుతం గా చేస్తారు. ఈ రోజే వాళ్ళ newspaper "DTC తెలుగు పత్రిక" లో బతుకమ్మ గురించి వ్రాసారు కూడా. అది ఇప్పుడు చదివి వినిపిస్తాము!**

బతుకమ్మ అంటే పువ్వులు, పాటలు, అనుబంధాలు, ఆటలు గుర్తు కొస్తాయి. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి తల్లివేరు లాంటిది. రజాకార్ల హింసలను తట్టుకొని, నిలబడ్డ గొప్ప పండుగ. బతుకమ్మ పండుగ గురించి చాలా కథలు ఉన్నాయి – "బతుకునిచ్చే అమ్మ, బతికిన అమ్మ. బతికించే అమ్మ" లా ! సంస్కృతి కాలుష్యంతో కళ తప్పిన సమాజం లో, అందరినీ ఏకం చేసే పండుగ ఇది. నేలకూ, నీళ్ళకు, పాటకు , ఆటకు ఉన్న సహజ సంబంధాన్ని చాటిచెప్పే పండుగ ఇది. మానవ సంబంధాలు, అనుబంధాల తియ్యదనాన్ని పంచేది ఈ పండుగ.

ఒక కథ: ధర్మాంగదుడు అనే రాజు , అతని భార్య సత్యవతి సంతానము లేక అనేక పూజలు చేయగా , లక్ష్మీ దేవి అనుగ్రహముతో ఒక కూతురు పుట్టింది. పసిబిడ్డైన లక్ష్మి , అనేక గండములను గట్టెక్కినది కావున బతుకమ్మా అని పేరు పెట్టారు. యువతులు మంచి భర్తను ప్రసాదించాలని కోరుతూ బతుకమ్మను కొలుస్తారు. బతుకమ్మ పేర్చిన ఇంట సకల సౌభాగ్యాలు కలుగుతాయి .

మరొక కథ: అన్నా చెల్లెళ్ళ కథ. ఎంతో ప్రేమ తో ఉండేవారు. సంతోషాన్ని ,దుః ఖాన్ని కూడా పంచుకొనే వారు. కాని ఒక రోజు, ఆ చెల్లి బ్రతుకు చాలించింది , కాని కలలో కనబడి, "నా జీవితం అవ్వలేదు , నేను ఒక తంగేడు చెట్టులా పుట్టాను, తంగేడు పువ్వు లా జీవిస్తాను" అని చెప్పిందంట.

**బతుకమ్మ ఎలా చేస్తారు?**

పొద్దునే తంగేడు, గునుగు, మొదలగు పూలన్నింటినీ సేకరిస్తారు. మొదట వెదురు ప్లేటు లో గుమ్మడి ఆకులు పరిచి, వాటిపై గుండ్రంగా తంగేడు పూల వరుస చుట్టి, తరువాత గుమ్మడి, గునుగు , కట్ల, రుద్రాక్ష, గోరిమిడి, మం కెన, మల్లె, బంతి, చామంతి, మందార, పోకబంతి పూలతో వరుసలు పేర్చి బతుకమ్మను అందంగా గుడి గోపురంలా పేర్చుతారు. బతుకమ్మను పేర్చాక ఇంట్లో దేవుని దగ్గర ముగ్గుమీద పెడతారు. పొద్దుకుంకే ముందు బతుకమ్మను కూడళ్ళలో పెట్టి, ముస్తాబైన ఆడపడుచులంతా ఒక చోటికి చేరుతారు. మధ్యలో బతుకమ్మలను పెట్టి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతుంటారు. పాటల చివరి ఉయ్యాలో, గౌరమ్మ, కోల్, చందమామ.. అంటూ పాడుతుంటారు.తరువాత బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. నిమజ్జనానికి ముందు బతుకమ్మపైన పెట్టిన గౌరమ్మను తీసుకుని ముత్తయిదువలు తమ అయిదోతనాన్ని కాపాడమని మంగళసూత్రాలకు రాసుకుంటారు. తొ మ్మిదో రోజు దుర్గాష్టమి నాడు "సద్దుల బతుకమ్మ" (పెద్ద బతుకమ్మ) అని– అన్ని రోజులకంటే పెద్దగా బతుకమ్మను పేర్చి, పైన పసుపుతో గౌరమ్మను పెడతారు. బతుకమ్మను పేర్చడంలో పోటీపడి, ఒకరికంటే ఒకరు పెద్దగా పేర్చుతుంటారు.

**Grand Children**:

అంతా ఆడవాళ్ళ పండుగ లా గే ఉంది, మరి మగవాళ్ళు ఏమి చేస్తారు?

**Grand Parents:**

వాళ్లకు ముఖ్యమైన పని: పూలు కోసుకురావడం! సద్ది .. అంటే ప్రసాదం తింటారు, చిందులు-గంతులు కూడా వేస్తారు ☺

## Grand Children:

భలే భలే .. మేము బతుకమ్మ project submit చేస్తాం. మేము కూడా బతుకమ్మ మంచిగా జరుపుకుంటాము!

డాలర్ లోని మధ్యాక్షరం కూడా లకారం! ఆ లకారం, అంటే లక్ష్మి, ఆగ్రహించి బయటకు వెళ్ళిపోతే .. మిగిలేది డర్ .. అంటే భయమే కదా!

అమ్మమ్మ లు, తాతయ్యలు, మరో ప్రశ్న - మీరు అమెరికా లో పుట్టి, ఇంత బాగా తెలుగు ఎలా చదువుతున్నారు, సంస్కృతులను గౌరవిస్తున్నారు?

## Grand Parents:

మనబడి మిషిగన్ లో 2014 లో మేము తెలుగు నేర్చుకున్నాం. అప్పుడు 280 మంది పిల్లలు ఉన్నా రు. September 2014 నెల లో ఒక అద్భుతం జరిగింది. California లో ఒక School District లో తెలుగు కూడా ఒక Official Language అయింది. Highschool credits కూడా ఇస్తారు. ఆ తర్వాత అమెరికా లో ఇంకా ఎన్నో School Districts ను add చేసారు!

September నెల లోనే మనబడి తరగతులు ప్రారంభం అవుతాయి! మీ అమ్మ, నాన్న లు కూడా మనబడి లోనే తెలుగు నేర్చుకున్నారు. ఈమధ్య ఎప్పుడు busy busy అని meditation మంత్రం జపిస్తున్నారు. మన భాష, సంస్కృతి, మన identity మన కి గౌరవం. మీరు కూడా మనబడి లో వెంటనే చేరండి.

(End)